# అర్థంకాని బాధ

బాలికాభూషణ్

ఈమధ్య ఒక చిత్రమైన అనుభూతి కలిగింది దానిని గురించి ఎవరితోనైనా, చెప్పటం చేసే కాని తోచదు కొన్ని అనుమానాలు అంతే ఒక వ్యాస రూపంగానో, కథగానో, కావ్యంగానో ప్రత్యక్షమై ప్రపంచాన్ని ఉద్ధరించడానికి బయలుదేరే పర్యంతం పట్టి బాధిస్తాయి

నా యీచిన్ని వ్యాసానికి సంబంధించిన ఇతివృత్తంలో అనుభూతి పొందటం వరకు మాత్రమే నావంతు ఆ జరిగిన సంఘటనలో నేనొక ప్రేక్షకుణ్ని పాత్రధారుణ్ని కాదు అలాంటప్పుడు ఈ 'నేను' కూగా ఎందుకు కలుపుతావయ్యా పెద్దమనిషీ అని ఎవరైనా ప్రశ్నించవచ్చు 'అహం' చంపుకోమని పెద్దలు బోధిస్తారు కాని ఈ 'అహమే' ఎక్కువగా కలవాణ్ణి అందలం ఎక్కిస్తారు

ఇంతకీ జరిగిన దిది రైలు బండిలో ప్రయాణం చేస్తున్నాను ఇంటర్ క్లాస్ పెట్టె నిజానికి నాకథకు రైలుపెట్టె ఇంటర్ తరగతికి చెందిన విషయానికి సంబంధంలేదు అవసరమైన విషయాలతో పాటు కొన్ని అనవసరమైన అంశాలు కూడా చేర్చడం రచయితలకు పరిపాటి లోపం అని కొందరనవచ్చు

రాత్రిసమయం మెయిలేమో బహు వేగంగా పోతోంది

ప్రయాణాలు చెయ్యడంవల్ల పదిఊళ్లు చూడడము, పదిమందిని పరిచయం చేసుకొనడము విశాలమైన హృదయకోశాన్ని సువిశాలం చేసుకొనడము జరుగుతుంది ప్రయాణాలు చేయడం విజ్ఞానం సంపాదించడానికి ప్రథమసోపానం ఇవన్నీ మనకి కొట్టిన పిండి

నా ప్రయాణానికి మాత్రం విజ్ఞానంతో ఎట్టి సంబంధము లేదు నేనిప్పటికి మూడు సంవత్సరాలుగా చేస్తున్న చెప్పులవ్యాపారానికి సంబంధించినది

ఆ పెట్టెలో కూర్చోడానికి కాదుకదా కాలు మోపడానికికూడా సలుపంతయినా సందులేదు తలుపుకి ఒకవైపునవున్న ఇ పకమ్మీ పట్టుకుని, శరీరాన్ని తలుపుకి చేర్చి కిందపడిపోకుండా గుమ్మానికి రెండువైపులా కాళ్ళు గట్టిగా బోటుపెట్టి తపస్సులో పడ్డాను

అప్పటికి రాత్రి రెండుకూగా దాటింది నిద్ర ముంచుకువస్తోంది అం దర్భంగా ఉన్న సమయాల్లో నిద్రాదేవత మరీ విజృంభిస్తుంది ఇప్పటి అవస్థకు తోడు నిత్యనైమిత్తిక జీవిత నిర్వహణంలో పడుతున్న బాధలుకూడా తలపుకు వచ్చే (కిందకు దూకి మానవ శ్రేయస్సుకో (నాబాధ ఇతరులకు లేకుండా చేసేనిమిత్తమని కిట్టనివాళ్లు చెప్పవచ్చు) ప్రాణత్యాగం చేద్దామనిపిస్తుందేమోనని భయం వేసినమాట వాస్తవం అందుచేత కాంగ్రెసు ఆదర్శాలు నెమరువేసుకుంటూ త్వరలో నే దేశంలో ప్రతిఒక్క ప్రయాణీకుడికి పడుకోడానికే కాదు హాయిగా నావడానికి కూడా తగినంత జాగా రైలుబళ్ళలో దొరుకుతుందని కలలు కంటున్నాను

కాని మొదటినుంచీ నాదృష్టిమాత్రం (వెనకటి సామెతల్లో ఒక మంచిసామెత లాగ) ఎదురుగా బల్లమీద కూర్చున్న యువదంపతులమీదనే ఉంది అవిఘ్నంగా 'అపరిచితులు, తరుణవయస్కులు' అయిన ఆయువదంపతులవైపు నేను తదేక దృష్టిగా చాలసేపుచూడడం ఆ పెట్టెలో మరెవ్వరికీ తెలియదు అంతవర కెందుకు? చాలసేపటిదాకా నాకే తెలియదు ఆ రైలు పెట్టెలో ఉన్నవారందరు గాఢనిద్రలో మునిగిఉన్నారు ప్రపంచాన్ని పరిశీలించడానికి అనుకూలమైన పరిస్థితి

ఆ దంపతులకు బహుశా కొత్తగా వివాహం అయిఉండవచ్చు ఈ అభిప్రాయం తప్పని ఎవరైనా అన్నట్లయితే అయిఉండకపోవచ్చునని అంగీకరించి రాజీ పడడానికి నేనుసిద్ధం

భర్త బల్లచివర కూర్చున్నాడు అతని పక్కనే భర్తని కొంచెం ఆనుకుని అతని భార్య కూర్చుంది ఆమెకవతల మరొక యువకుడు కూర్చుని ఉన్నాడు ఆ యువకుడు మన యువదంపతులకు ఏమీ కాదని చెప్పడానికి అతను స్వస్థతి ఉన్న సమయంలో కూర్చున్న వైఖరి నిదర్శనం మొదట్లో, తగలకుండా దూరందూరంగా కూర్చున్నాడు నిద్ర పైబడ్డకొలది కాళ్ళు ఎదురు బల్లకిందకి చాచి, కొంచెం కొంచెంగా ప్రక్కకు వాలి. చివరికి తల ఆ యువతి భుజానికి ఆన్చి సుఖంగా నిద్రపోయాడు

ఆమెసంగతి అంతవరకు నిద్ర ఆపుకుంటూవచ్చింది ఇక శక్తిలేని స్థితిలో కళ్ళు వాటంతటఅవే మూతపడిపోయాయి తల రెండు మూడు సార్లు అటూ ఇటూ ఊగి చివరికి ఆ పక్కయువకుని తలకు ఆనుకుంది

ఇక భర్త కొత్తగా వివాహం అయిందేమో, ఒకరకంగా చాలా బాధకరమైన దశలో ఉన్నాడు భార్య సర్వకాలసర్వావస్థల్లో తనవైపే చూస్తూ, తనతోటే మాట్లాడుతూ, తతిమ్మా ప్రపంచంతో సంబంధం లేనట్లు, అసలా ప్రపంచమే లేనట్లు ఉండాలని భర్త కోరుకోనవచ్చు ఒక వేళ భార్య మరెవరివైపు అయినా దృష్టి సారించిందా అవతలివ్యక్తిని చీల్చిచెండాడి, ముక్కలు చేయాలని అనిపించవచ్చు

ఇది ఆత్మసంయమనం కలిగిన మహానీయుల సంగతి కాదు అప్పుడప్పుడే యౌవ్వనంలో అడుగు పెట్టి, నరాల్లో ఉష్ణరక్తం ప్రవహిస్తున్న సామాన్యయువకుల విషయం అతనుమాత్రం మొదటినుంచీనిద్ర ఆపుకుండా అలాగే కొరివిలా కూర్చుని రాధ పరిశోధక నవల ఒకటి చదువుతున్నాడు భార్య కొంచెం పక్కకి ఒత్తిగిలినట్లు అనిపించిందేమో అటు చూచాడు ఆమెస్థితి గోచరించింది బాధకలిగింది చేతితో ఆమెభుజంమీద నెమ్మదిగా తట్టాడు ఆమెలో చలనంలేదు కొంచెంగట్టిగా తట్టాడు ఆమె కదిలింది అప్పుడు కొంచెం 'అపవారించి' 'ఏయ్ ఈవతలకి జరుగు అన్నాడు

ఆమె కళ్లు బలవంతంగా తెరుచుకుంది అలాగే భర్తవైపు అర్థంకాని చూపులు చూస్తూ భర్తకు దగరగా జరిగింది గండం గడవగానే భర్త తిరిగి పుస్తకంలో లీనమయ్యాడు

ఆవతలి యువకుడు తలకు బోటులేక

పోవడంతో కళ్లు తెరచి, పక్క యువతి మీద పడుతున్నందుకు బాధపడి, అటువైపు మొగ్గి తిరిగి నిద్రలోపడ్డాడు

ఇటు ఈమెకూడా తిరిగి నిద్రలో పడింది మరి రెండు నిమిషాలయ్యేసరికి ఆ ఇరువురు మొదటి స్థితికి వచ్చేశారు నీరు పల్లాన్ని వెతుక్కున్నట్లుగానే నిద్రలో ఉన్న శరీరంకూడా సుఖం వెతుక్కుంటుంది

ఈ దృశ్యం తిరిగి కంటపడగానే ఆ భర్తకు కోపం వచిందనే చెప్పాలి ఈసారి గట్టిగానే 'ఇవతలికి జరుగు' అని భార్యని గదమాయించాడు ఆమె అతి కష్టంమీద నిద్రలోంచి బయటపడి, ఎత్తలేక ఎత్తలేక ఎలాగో కంటిరెప్పలు సగంవరకు పైకెత్తి భర్తవైపు చూసింది భర్తకి కోపం వచ్చినట్లు ఆమెహృదయం తెలుసుకుంది కాని, ఎందుకోమాత్రం ఆమె మెదడుకు అర్థం కాలేదు తెలుసుకోడానికి తగినంత ఓపిక లేదు శరీరం ఆమె స్వాధీనంలో లేదు -

అయన మరికొంత మొరటుగా 'జరుగు' అన్నాడు ఆమె జరిగింది అవతలి యువకునితల ఈపర్యాయం ఆమెతోకూడా జరిగి, ఆమె భుజంమీద స్థిరనివాసం ఏర్పరచుకుంది ఇది క్షమించరాని వ్యవహారంగా పరిణమించడంతో భర్త ఆ యువకునివైపు గుడ్లురిమి చూచాడు ఆమెకప్పుడు కొంత అర్థమయింది సిగ్గుపడింది కాని, తన తప్పేమీ లేకుండా తనపై భర్తకు కోపంరావడం మనస్సుని బాధించింది నిస్సహాయంగా దీనంగా భర్తవైపు చూసింది ఇంకా ఆ యువకుడు తన తల పక్కకి తీసుకోనైనా లేదు ఆమెను తిరిగి తిద్ర ముంచెత్తింది



భర్తకి కోపం అధికమైంది బల్లమీద నుంచి లేచాడు ఈసారి గట్టిగానే తట్టి భార్యని లేపాడు తానేమో బల్లదగ్గర కిందఉన్న పెట్టెమీద కూర్చుని భార్యని బల్లచివరికి జరగమన్నాడు ఆమె జరిగిలది కాని, ఆమెకళ్లల్లో అదే నిస్సహాయత, అదే బాధ

ఆ పక్క యువకుడుకూడా ఆమెతో పాటుగా పక్కకు వాలాడు ఆమెకు ఈపర్యాయం భర్తకోపం గుర్తుందేమో, మోచేతులు కాళ్ళమీద ఆనుకుని ముందుకు వంగి చేతుల్లో తలపెట్టుకుని తిరిగి నిద్రపోయింది ఈ పర్యాయం ఆ యువకుని తల ఆమెవీపు ఆధారంచేసుకుంది

అంతే ఆ భర్త రుద్రుడయ్యాడు కూర్చున్న చోటనుంచిలేచాడు భార్యని లేపాడు లేచింది మంచినీళ్ళు ఇమ్మన్నాడు లేచి, మరచెంబు బల్లక్రింద నుంచి తీసి, మంచినీళ్ళు ఇచ్చింది కిందతను కూర్చున్న పెట్టెమీద కూర్చోమన్నాడు ప్రపంచానికి దూరంగా జడపదార్థాలైన పెట్టెలు పరుపుచుట్టలు ఉన్నచోట కూర్చుంది భర్త తిరిగి తన మొదటిస్థానంలో కూర్చుని, అవతలి యువకునివైపు జుగుప్సతో చూసి, మౌనంగా ఉన్నాడు అతడేమో ఈ నాటకంతో తన కేమీ సంబంధం లేనట్లు, ఏ ఆధారమూ లేకుండా తల గాలిలో వ్రేలాడేసి అలాగే నిద్రపోతున్నడు

ఇక ఆమెకు ఎటువాలడానికి కాని చేరబడడానికి కాని అవకాశం లేదు కళ్ళు తెరిచి కూర్చుని, నిద్రపోకుండా ఉండడానికి శక్తిలేదు భర్తకోపానికి విరుగుడు లేదు మరొకవంక సిగ్గు బాధిస్తోంది అలాగే తల పైకెత్తి నిస్సహాయంగా అరమోడ్పు కన్నులతో, ఆపెట్టెఅంతా ఒక్క పర్యాయం కలయచూసింది చివరికి ఆమె

(20-వ పేజీ చూడండి)

కమః ఏంచెయ్యాము మరి? మాకు పుణ్యానికి సౌకర్లూ - ఇల్లూ *Furniture* వస్తున్నాయా మరి?

మీనా• ఓహో! మాటలు మారిపోతున్నాయే! అవన్నీ వారికి గనుక ఇచ్చారుగానీ అందరికీ యిస్తారనుకున్నారా?

తారా అవును మరి సామాన్యులకు ఇస్తారా మరి?

సులో మీరు సమర్థించబోకండి కన్నుమూసి కన్ను తెరిచే అంతలో పేరు పేరు వరుసనా ఇళ్ళను కట్టించే మీరు - సర్ది చెప్తున్నారా?

కమ సులోచనమ్మగారూ! పోనీయండి తగవు పెంచినకొద్ది పెరుగుతుంది

తారా: ఏమిటండీ పెరిగేది? వీళ్ళ సంగతంతా నాకు తెలుసు ఎందుకని ఊరుకున్నానుగాని వీళ్ళకుటుంబాలలో ఉన్న నీతి నాకు తెలుసు

కమ అబ్బ! అదంతా ఎందుకు లేస్తురూ?

మీనా ఏమండోయి మాటలు సరిహద్దులను దాటిపోతున్నాయి అప్పటినుంచీ ఊరకున్నాను వైగ్యులసంగతి మాకూ తెలుసు

కమల మీనాక్షమ్మగారూ! మాట్లాడేది మనము స్త్రీలము - మగవాళ్ళ ఉద్యోగాలూ - జీతాలూ ఇక్కడ - మనకెందుకు?

తారా: వాళ్లవి కాకపోతే మనకు ప్రత్యేకముగా ఉన్నాయేమిటి? వాళ్లవైతేఏం - మనవైతే యేం? అట్లా లాయరు మాటలు మాట్లాడుతారేం?

కమల అందుకనే మనముకూడా పచ్చీసుకాయలులాగే ఉంటున్నాము

సులో. ఏమండోయి! ప్రపంచాన్ని ఏలేది వకీళ్లూ డాక్టర్లూ కాదు!

కమ మరి ఎవరూ? కమిషనర్లూ - ఇంజనీయర్లా?

తారా• ఛీఛీ! ఏమి సంభాషణ! మితిమీరిపోతున్నది ఇటువంటప్పుడు ఆట చాలిస్తేనే మంచిది

సులో ఇటువంటి చోటికి రావటము నాదే తప్పు

మీనా: సరదాగా ఆడుకుందామని రమ్మన్నానుగాని - నాతో ఆడటానికి వీళ్లు తగనివాళ్లు అందుకే మావారు అందరితో కలియవద్దని చెప్పుతూ ఉంటారు

కమ: వేషములో ఉన్న నాగరికత మాటలోకూడా ఉన్నదని భ్రమించాను సుమా!

తారా ఎరక్కపోయి వచ్చాను ఇంకెప్పుడూ రాకూడదు ఛీఛీ

మీనా ఇంకెప్పుడూ పచ్చీసుమాట తలపెట్టకూడదు ఛీఛీ

★

# అర్థంకాని బాధ

(9-వ పేజీ తరువాయి)

కళ్ళు గుమ్మందగ్గర నిలబడిఉన్న నామీద పడ్డాయి

కుడికాలిమీద బరువు ఎడమకాలిమీదికి మార్చుకుంటూ, అంతే నిస్సహాయంగా దీనంగా నేనుకూడా ఆమె కళ్ళల్లోకి చూశాను

సరిగా ఆ సమయంలో నాకు మరొక ఉదంతం తలపుకు వచ్చింది

ఒకప్పుడు ఒక మిత్రుని ఇంటికి వెళ్లాను. నా మిత్రునికొడుకు ఎనిమిది తొమ్మిదేళ్ళవాడు తన కుక్కపిల్లతో ఆడుకుంటూ దానికి గమ్మత్తులు నేర్పుతున్నాడు

కుక్కపిల్ల ఎదురుగా కర్రపుల్ల పెట్టి 'ఊ' అన్నాడు వెంటనే దాన్ని చేత్తో పట్టుకుని పైకెత్తి పుల్లమీదనుంచి దాటించాడు తిరిగి కుక్కపిల్లని మొదటి స్థానంలో కూర్చోపెట్టాడు దాని ఎదుట కర్రపుల్లపెట్టి "ఊ" అని, సంజ్ఞచేశాడు అది అర్థంకానిచూపు చూసి కదలకుండా అలాగే కూర్చుంది

కోపంవచ్చిందేమో ఒక్క దెబ్బ వేశాడు ఆ కుక్కపిల్ల నిస్సహాయంగా దీనంగా వాడివైపు చూచింది తిరిగి కర్రపుల్ల దాని ఎదుటపెట్టి, దూకమన్నాడు అది అలాగే కూర్చునిఉంది

ఏమనుకున్నాడో దానికి మళ్ళీ పాఠం చెప్పాడు తిరిగి పరీక్షాసమయం ఆసన్నమైంది సంజ్ఞచేసి, దూకమన్నాడు అది దూకలేదు కొట్టాడు నాలుగయిదు పర్యాయాలు ఇలాగే జరిగింది ఆ పిల్లవాడు దూకమని ఆదేశించడము, అర్థంకాక అది అలాగే ఉండడము, వాడు కొట్టడము, అది నిస్సహాయంగా వాడివైపు చూస్తూ ఉండడము జరిగింది

ఆ బాలుడికి కోపం రెచ్చిపోయింది ఆఖరిదెబ్బ గట్టిగా తగిలింది అది అన్ని పర్యాయాలు దెబ్బలు తింది అర్థంకాని బాధ పడింది తన తెలివితక్కువకు లోలోపల సిగ్గుపడిందేమో కూడా తిరుగుబాటు చేయలేదు ఆఖరికి తన చిన్ని యజమానిదగ్గర నుంచి పారిపోయి, ఆ బాధ తప్పించుకోడానికైనా ప్రయత్నించలేదు కాని, ఆఖరిదెబ్బ మాత్రం భరించలేకపోయింది కాబోలు వేదనాసూచకంగా ఒక్క మూలుగు మూలిగింది ఆ సమయంలో ఆ కుక్కపిల్ల కూడా తనబాధ తప్పించమని కాబోలు, ఆ గది అంతా అలాగే నిస్సహాయంగా కలయచూసింది

తన ప్రియమైన కుక్కపిల్ల మూలుగు ఆ బాలుని హృదయం కరిగించిందేమో అమాంతం దాన్ని పైకెత్తి పొదివి పట్టుకుని, 'పరవాలేదులే, టైగర్ పాపం నీకు రాలేదేం మళ్ళీ ఇంకోసారి చెబుతాలే' అంటూ దాన్ని ముద్దుపెట్టుకున్నాడు

ఆ కుక్కపిల్ల బాధంతా ఒక్క త్రుటిలో మరిచిపోయి, ఆనందంతో, కృతజ్ఞతతో ఒళ్లంతా వణికిపోతూఉండగా, తన చిన్ని యజమానిమూతి ఆప్యాయంగా నాకింది

ఇంతకీ, అంతలోనే నేను దిగిపోవలసిన స్టేషన్ రావడంచేత, ఆ నా గైలు మిత్రుల ఉదంతం ఏవిధంగా ముగిసిందో చెప్పలేనందుకు క్షమిస్తారుకదూ?

★


కార్బైడ్

## గాస్ లాంతర్లు




కొత్త లాంతర్లు, ధరలు తగ్గింపబడినవి 10 సం॥లు గ్యారంటీ గవర్నమెంటు ఆఫీసులలో అప్రూవు కాబడినవి మంచి ప్రకాశవంతమైన వెలుతురిచ్చును వెంటనే ఆర్డరివ్వండి అంత తక్కువ ఖరీదుకు యితరచోట్ల దొరకవు ఖరీదు రు 18/ పోస్టేజి వగైరా రు 5/ లు మూడు వారాలు తర్వాత ఖరీదు రు 36/ లు అవుతుంది

**STANDARD W Co**

Post Box 288, Calcutta 1